
ఆదిలాబాద్ సూర్య
www.suryaa.com
సూర్య 18వ వసంతంలోకి...
ఆదివారం 13 ఏప్రిల్ 2025 పేజీలు 04
★మంచిర్యాల ★ నిర్మల్ ★కొమురం భీం ఆసిఫాబాద్





ఘనంగా హనుమాన్

# జయంతి వేడుకలు

**- పాల్గొన్న ప్రముఖులు , ప్రత్యేక పూజలు**

**- ఆలయ అభివృద్ధికి రూ. పది లక్షలు నిధుల కేటాయింపు**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 12,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ హనుమాన్ ఆలయంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

### ఆలయంలో ప్రత్యేక పూజలు

హనుమాన్ జయంతి పురస్కరించుకొని ఆలయ ప్రధాన పూజారి శిరీష్ శర్మ, పూజారులు శ్రీనివాస్, రాజు, నరేష్, మహేష్, పూర్ణచందర్, శేఖర్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ఆవరణలో హోమం కార్యక్రమం నిర్వహించారు. ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభమై కలశపూజ, ధ్వజారోహణం, సహస్ర పుష్పార్చన, నవగ్రహ పూజ పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు.

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రముఖులు

హనుమాన్ ఆలయంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేతో పాటు, స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి శ్యాం నాయక్, మాజీ జెడ్పిటిసి అరిగెల నాగేశ్వరరావు, మాజీ ఎంపిపిలు మల్లికార్జున్, బాలేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు గాదవేణి మల్లేష్ చిలువైన వెంకన్న,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్, వివిధ సంఘాల నాయకులు కోట వెంకన్న, చరణ్ మసాడేలు హాజరయ్యారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ( మిగితా...2లో )

# అంబేద్కర్ జయంతిలోగా విగ్రహ ఏర్పాటు పనులు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్ :**

ఈ నెల 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని విగ్రహం ఏర్పాటు పనులను రేపటిలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తాలో కొనసాగుతున్న డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ నెల 14వ తేదీన డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లాలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా విగ్రహ ఏర్పాటు పనులు వేగవంతం చేసి ఈ నెల 14వ తేదీన ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జయంతి వేడుకలలో భాగంగా నిర్వహించే కార్యక్రమాల సంబంధిత పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి

**- ఆలయ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు భూమి పూజ-ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు**

**కడెం,ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలోని ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం కడెం మండలంలోని మాసాయిపెట్ గ్రామంలో హనుమాన్ ఆలయం చుట్టూ 6లక్షల పైచిలుకు నిధులతో నిర్మించనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ఆలయాలను అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం పాటు పడుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగెల భూషణ్,ఆలయ కమిటీ చైర్మన్ దినకర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, నాయకులు తక్కళ్ళ సత్తన్న, రెంకల శ్రీనివాస్ యాదవ్, ఆకుల లచ్చన్న కోల శ్రీనివాస్,దుర్గం రాజేష్, రాజు,అంజన్న,స్వామి మాల దారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భవిష్యత్ ప్రణాళికలు కింది స్థాయి నుండే మొదలవ్వాలి

**- డాక్టర్ ముంజం శంకర్రావు**



**లక్షెట్టిపేట, ఏప్రిల్ 13, సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థులు భవిష్యత్ ప్రణాళికలు కింది స్థాయి నుండే మొదలవ్వాలని, లక్ష్యాలను నిర్ణయించుకోవడంతోనే సరిపెట్టుకోకుండా విద్యార్థినీ, విద్యార్థులు తమ భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకోవడమనేది బాల్య దశలోనే జరగాలని.. దీనికి తగినటువంటి కృషి కూడా బాల్య దశ నుండే ప్రారంభించబడాలని డాక్టర్ ముంజం శంకర్రావు పేర్కొన్నారు. శనివారం స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ప్రతిష్టాత్మక పి.ఎం. శ్రీ స్కీంకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సైంటిస్టు,పూర్వ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థి డాక్టర్ శంకర రావు పలు అంశాలపై విద్యార్థినులకు అవగాహన కలిగించారు. ( మిగితా...2లో )

# నస్పూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి శూన్యం




**- రఘునాథ్ వెరబెల్లి**

**నస్పూర్,సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి శూన్యం అని,గావ్ ఛలో,బస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా,శనివారం, నస్పూర్ సీతారాంపల్లిలో, రఘునాథ్ వెరబెల్లి బిజెపి మంచిర్యాల్ జిల్లా మాజీ అధ్యక్షులు అన్నారు. బస్తీ చలో కార్యక్రమంలో పాల్గొని, ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం స్థానిక రేషన్ షాపు ను సందర్శించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీతారాంపల్లిలో ముఖ్యంగా డ్రైనేజీ, త్రాగు నీరు, రోడ్ల సమస్య తీవ్రంగా ఉందని, సింగరేణి ప్రాంతంలో వేల కోట్ల రూపాయలు ఆదాయం ఉన్నప్పటికీ, అభివృద్ధి చెందటం లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికల సమయంలో 6 గ్యారెంటీల పేరుతో,ప్రజలు పెన్షన్ల పెంపు, మహిళలకు 2500 రూపాయలు, విద్యార్థినులకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం, వంటి అనేక హామీలు, ఇచ్చి పేద ప్రజలను మోసం చేశారని, మండిపడ్డారు. వెంటనే నస్పూర్ ప్రాంతంలో ఉన్న ప్రజలకు, మౌలిక సదుపాయాలు కల్పించి, సమస్యలను పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల అశోక్ వర్ధన్, జీవీ ఆనంద్ కృష్ణ, సత్రం రమేష్, పానుగంటి మధు, మిట్టపల్లి మొగిలి, కట్కూరి సతీష్ కుమార్, ఈర్ల సదానందం, కుర్రె చక్రి, పొనవేని సదయ్య, ఆకుల నరేందర్, జాడి తిరుపతి, మద్ది సుమన్, మాడిశెట్టి మహేష్, కట్కూరి తిరుపతి, దేవేందర్, చల్లా విక్రమ్, రాచకొండ సత్యనారాయణ, గొల్ల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



సూర్య



ఘనంగా హనుమాన్

# జయంతి వేడుకలు

## - పాల్గొన్న ప్రముఖులు ప్రత్యేక పూజలు - ఆలయ అభివృద్ధికి రూ. పది లక్షలు నిధుల

మొదటి పేజీ తరువాయి..

### కలెక్టర్ , ఎమ్మెల్యేలకు సన్మానం





జయంతి వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే దంపతులను, ఎమ్మెల్యే కోవా లక్ష్మి లను ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు అరిగెల నాగేశ్వరరావు అధ్యక్షతన శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో ప్రశాంతత పెరుగుతుందని తెలిపారు.

### పోలీసుల ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు

జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల నేపథ్యంలో ఏఎస్పి చిత్తరంజన్ అధ్యక్షతన హనుమాన్ జయంతి వేడుకలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద వాహనాలు పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయడంతో పాటు, ఆలయానికి పెద్ద ఎత్తున వస్తున్న భక్తులను నియంత్రించేందుకు ప్రత్యేకంగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

### ఆలయంలో సేవా కార్యక్రమాలు

అన్నదాన కార్యక్రమాన్ని పురస్కరించుకునే ఆలయంలో వివిధ సంఘాలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక వ్యాపారుడు సాయిని సంతోష్ కుటుంబ సభ్యులు, మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు భక్తులకు తాగునీటిని అందించగా, స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.

### పది లక్షల నిధులతో ఆలయం అభివృద్ధి

స్థానిక కేస్లాపూర్ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి ఆధ్వర్యంలో 10 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం నిధులు ఉపయోగపడతాయని తెలిపారు. మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ధర్మపురి వెంకటేశ్వర్లు, గుండా వెంకన్న, కమిటీ సభ్యులు పిన్న వివేక్, సాయిని రాజశేఖర్, ఎకరాల శ్రీనివాస్ లక్ష్మణమూర్తి రాధాకృష్ణ చారి డాక్టర్ మధు డాక్టర్ రమేష్ సుధాకర్ నాయకులు గాజుల సత్యనారాయణ, వెంకన్నమురళి పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయండి..సింగరేణి ఏరియా అధికారులు

**మందమర్రి, ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి ఆధ్వర్యంలో ఈ నెల 14న నిర్వహిస్తున్న అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని సింగరేణి ఏరియా ఎస్ఓటు జిఎం విజయప్రసాద్, పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్ లు కోరారు. శనివారం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై సింగరేణి ఏరియా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని సింగరేణి అంబేద్కర్ గ్రీన్ పార్కు వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించాలని, అదేవిధంగా అంబేద్కర్ జయంతి వేడుకలను సీఈఆర్ క్లబ్ లో ఘనంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సంఘం సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలొ ప్రతి ఒక్కరు పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ లైసెన్ అధికారి మైత్రేయ బందు, ఎస్టి లైసెన్ అధికారి బాబు, డివైపిఎం ఎండి ఆసిఫ్, కార్యాలయ సూపరింటెండెంట్ రాయలింగు, సుదర్శన్ వైస్ ప్రెసిడెంట్ సింగరేణి ఎస్సీ, ఎస్టి ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్, హరి రామకృష్ణ, కే తిరుపతి (ఎస్సీ) డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, రవికుమార్ ఎస్టి జనరల్ సెక్రెటరీ, శివ (ఎస్టి) సెంట్రల్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, తిరుపతి (ఎస్టి) వైస్ ప్రెసిడెంట్, ఎస్సీ & ఎస్టీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో

## శిక్షకుల కొరకు దరఖాస్తుల స్వీకరణ

### - జిల్లా క్రీడా యువజన సేవల శాఖ అధికారి రమాదేవి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా క్రీడా యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా క్రీడా యువజన సేవల శాఖ అధికారి రమాదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ శిబిరాల నిర్వహణ కొరకు ఆసక్తి గల పి.డి. /పి.ఈ.టి.,క్రీడాకారుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, మే 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 6 గం.ఎల నుండి 8.30 గం.ల వరకు సాయంత్రం 5 గం.ల నుండి 6 గం.ల వరకు శిక్షణ అందించవలసి ఉంటుందని, గ్రామీణ ప్రాంతాలలోని 14 సం.ల బాల బాలికలకు మాత్రమే శిక్షణ ఉంటుందని తెలిపారు. శిక్షకులకు క్రీడా ప్రాధికార సంస్థ నుండి పారితోషికం అందించడం జరుగుతుందని తెలిపారు.ఆసక్తి గల పి.డి. / పి.ఈ.టి.లు, క్రీడాకారులు ఈ నెల 20వ తేదీ సాయంత్రం 5 గం.ల లోగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని రెండవ అంతస్తులోని జిల్లా క్రీడా యువజన సేవల శాఖ కార్యాలయంలో స్వయంగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆధార్ కార్డు, గుర్తింపు కార్డు, క్రీడా ప్రావీణ్య ధృవపత్రాల నకల ప్రతులు జతపరిచి దరఖాస్తు చేయాలని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

### ప్రతిభగల విద్యార్థికి ల్యాప్ ట్యాప్ బహుకరించిన ఎమ్మెల్యే.

**కాగజ్నగర్ ,సూర్య మేజర్ న్యూస్**

ఒలింపియాడ్ పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.కాగజ్ నగర్ పట్టణంలోని సర్సిల్క్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఫిబ్రవరి 2వ తేదీన నిర్వహించిన ప్రతిష్టాత్మక ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ పరీక్షలో కాగజ్ నగర్ పట్టణం శ్రీ చైతన్య పాఠశాల బ్రాంచ్ విద్యార్థి రామడుగుల ఆర్య పరీక్షలో ప్రతిభ కనబర్చి ల్యాప్‌టాప్‌ను కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా శనివారం ఎమ్మెల్యే ఆ విద్యార్థికి ల్యాప్‌టాప్‌ను బహుకరించి అభినందనలు తెలిపి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని విద్యార్థికి సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్స్ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, రాష్ట్ర సమన్వయకర్త జయరాజ్, మంచిర్యాల ఏజిఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్లు నాగరాజు, జయశ్రీ, ప్రిన్సిపాల్ స్రవంతి, ప్రాథమిక ఇన్‌ఛార్జ్ దీప్తి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## విద్యార్థులు భవిష్యత్ ప్రణాళికలు కింది స్థాయి నుండే మొదలవ్వాలి

### - డాక్టర్ ముంజం శంకర్రావు

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా డాక్టర్ శంకర రావు మాట్లాడుతూ.. మొదట తాను చదువుకున్న సాంఘిక సంక్షేమ గురుకుల అసిఫాబాద్ పాఠశాల గురించి, తనకు విద్యాబోధన చేసిన గురువుల గురించి ప్రస్తావన చేసారు. తాను జేబులో 1 రూ.. లేనటువంటి పేదరికం నుండి కోట్ల రూపాయలు సంపాదించే స్థాయికి ఎదగడానికి వివిధ సందర్భాలలో ఎన్నో అవార్డులు రివార్డులు పొందడానికి మన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు ఎంతగానో దోహదపడ్డాయని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులందరూ భవిష్యత్తులో గొప్ప లక్ష్యాలను నిర్ణయించుకొని, వాటిని



సాధించుకోవడానికి అవసరమైతే రోజుకు 18 గంటల పాటు శ్రమించాలని, భవిష్యత్తును అద్భుతంగా తీర్చిదిద్దుకోవడానికి అనేక రకాలైన కోర్సులు వివిధ యూనివర్సిటీలలో అందుబాటులో ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవడం విద్యార్థుల యొక్క బాధ్యత అని అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా, విద్యార్థుల యొక్క ఎడ్యుకేషన్ కెరీర్ గైడెన్స్ గురించి అనేక అంశాలను వివిధ కోర్సులను ఏ విధంగా చదువుకోవాల్సి ఉంటుందనేటువంటి అంశాలను కూడా వివరంగా తెలియజేశారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థినులు సైన్స్ కు సంబంధించిన అనేక ప్రశ్నలను ఎంతో ఉత్సాహంగా అడిగినప్పుడు, వాటన్నింటికీ తగు జవాబులను ఓపికగా, వివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపల్ కే.రామ కళ్యాణి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ కే.మహేశ్వర రావు, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ కే. శ్రీలత, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

భారీ బందోబస్తు నడుమ

# హనుమాన్ శోభయాత్ర

### - వీడియో కెమెరాలు,డ్రోన్ కెమెరాలతో, ప్రత్యేక సిసిటీవీ లతో పర్యవేక్షణ- ర్యాలీ పూర్తి అయ్యేంతవరకు హనుమాన్ విగ్రహానికి ఇరువైపులా పోలీసు సిబ్బంది ఏర్పాట్లు - జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్

**ఆదిలాబాద్ ఏప్రిల్ 12,సూర్య మేజర్ న్యూస్**

హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలోని పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసి బందోబస్తు ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్. పట్టణంలో 300 మంది సిబ్బందితో భారీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది స్థానిక సెంట్రల్ గార్డెన్స్ నందు బందోబస్తు సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటుచేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు హనుమాన్ ర్యాలీ సందర్భంగా ప్రత్యేకంగా వీడియో కెమెరాలు, డ్రోన్ కెమెరాలు, సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసి బందోబస్తు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నట్లు



తెలిపారు. పట్టణంలో సిబ్బందిని సెక్టర్ ల వారిగా విభజించి బందోబస్తు ప్రక్రియను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బందోబస్తు లో ముఖ్యంగా శోభాయాత్ర సంచరించి దారి పొడవున ఉన్న భవనాలపై రూఫ్ టాప్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా ర్యాలీ జరుగు ప్రదేశాలలో ట్రాఫిక్ డైవర్షన్ ఏర్పాటు చేసినట్లు పట్టణంలోని అంతర్గత రోడ్లను వినియోగించుకోవాలని తెలిపారు. బందోబస్తు ప్రక్రియ కొనసాగుతుందని ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ అడిషనల్ ఎస్పీ బి సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సూర్య
ఆదివారం 13 ఏప్రిల్ 2025



# మహనీయుల ఆశయాలను అనుసరిద్దాం

## - ఖానాపూర్ బీఆర్ఎస్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్

**జన్నారం, ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్ :**

మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఖానాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్చార్జి భుఖ్య



జాన్సన్ నాయక్ అన్నారు. శనివారం జన్నారం మండల కేంద్రంలో గల ఆర్ఆర్ఎస్ ఫంక్షన్ హాల్లో జరిగిన మహనీయుల జయంతి ఉత్సవాల కార్యక్రమంలో జాన్సన్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ ఏప్రిల్ నెలలోనే మహాత్మ జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జరుపుకోవడం హర్షించుకోదగ్గ విషయం అన్నారు. ప్రపంచ మహోన్నత మేధావిగా ఎదిగిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఈ మాసంలోనే జన్మించడం, మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ జగ్జీవన్ రామ్‌లు దేశం కోసం ఎనలేని సేవలు చేశారని వారిని ఎప్పటికీ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ నాటి సమాజంలో స్త్రీలకు విద్యను అందించడానికి తన భార్యని మొట్టమొదటిసారిగా చదివించి భారతదేశపు మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన మహనీయుడు మహాత్మా పూలే నని, ఆయన భావాలను, ఆలోచన విధానాలను గుర్తుంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇలాంటి మహానుభావుల జయంతి వేడుకలను ఎస్టీటీ చైర్మన్, టీఎన్ఎంవిఎస్ రాష్ట్ర అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంస్థ నాయకుడు సాయిని ప్రసాద్ నేత ముందుండి నిర్వహించడం ఎంతో ప్రధాన్యతనిస్తుందని అన్నారు. ముందుగా జన్నారం మండల కేంద్రం సమీపంలో గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి బైక్ ర్యాలీ ఆర్ ఆర్ ఎస్ ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించారు. మార్గమధ్యంలో గల తెలంగాణ తల్లి విగ్రహంతో పాటు, తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ అలాగే అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయంతి వేడుకలకు హాజరైన నాయకులను ప్రసాద్ నేత శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుర్రం రాజారాంరెడ్డి, జిల్లా మండల నాయకులు ఫజల్ ఖాన్, మున్వర్ అలీ ఖాన్, సిటీమల భరత్ కుమార్, తాళ్లపల్లి రాజేశ్వర్, బాణవత్ రాములు నాయక్, జాడి గంగాధర్, సుల్వ జనార్ధన్, చెట్పెల్లి సత్యం, బాలసాని శ్రీనివాస్ గౌడ్,నర్సింలు,శ్రీరామోజు కొండయ్య,తదితరులు పాల్గొన్నారు.

## న్యూ వెల్మల్‌లో భూసార పరీక్ష కేంద్రం ప్రారంభం
### -రైతులు సద్వినియోగం చేసుకోవాలి
### - డీసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు

**సోన్, ఏప్రిల్ 12 సూర్యా మేజర్ న్యూస్:**

మండలంలోని న్యూ వెల్మల్ గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు నేస్తం భూసార పరీక్ష కేంద్రం , రిత్విజ ఫర్టిలైజర్ ను శనివారం నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు, ఏవో వినోద్ కుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రైతులకు మట్టి పరీక్ష కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. నేడు ఆధునిక యుగంలో భూసార పరీక్షలు తప్పనిసరని అన్నారు. మట్టి పరీక్షలు నిర్వహించిన తర్వాతనే పంటలు వేసుకోవాలని సూచించారు. భూసార పరీక్షల వల్ల, భూసారాన్ని కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చని పేర్కొన్నారు. రసాయన ఎరువులను తగినంత మోతాదులో వాడుకోవాలని అన్నారు. అనంతరం భూసార యంత్రాన్ని గురించి వ్యవసాయ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేవలం ఐదు నిమిషాలలో మట్టి పరీక్షలు తెలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు అశోక్ కుమార్, ప్రగతి, అంబాజీ, కాంగ్రెస్ నాయకులు గడ్డం స్వామి, పెద్ద లక్ష్మణ్, రామ్ రెడ్డి, రాజనర్సింహారెడ్డి, తోట సాయన్న,రోడ్డ రాజేశ్వర్,గజ్జల గంగాధర్,అమృత్ రాజ్ నిర్వాహకులు బొండ భోజన్న,కొండ రవి రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# దొంగల ముఠా అరెస్ట్

**ఆదిలాబాద్ ఏప్రిల్ 12,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ పట్టణంలోని వివిధ కాలనీలకు సంబంధించి ఒక ముఠగా ఏర్పడి జల్సాలకు అలవాటుపడి పలువురు యువకులు నేరాలకు పాల్పడుతూ జల్సాలకు తిరుగుతూ డిసెంబర్ 12న ఆదిలాబాద్ గ్రామీణ మండలం రామాయి గ్రామంలో గల తెలంగాణ గ్రామీణ బ్యాంకుకు కన్నం వేసి లోపలి ప్రవేశించి బ్యాంకులో అమర్చిన మోషన్ డిటెక్షన్ అలారాం సైరన్ రావడంతో దొంగాతనం విఫలమై, పారిపోవడం జరిగిందని,ఈ కేసులో మొత్తం 9 మంది దొంగలు నేరానికి పాల్పడగా,అందులో ముగ్గురు వ్యక్తులు శనివారం ఆదిలాబాద్ గ్రామీణ మండలం కచకంటి గ్రామ శివారులో పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించగా పోలీసులు పట్టుకోగా నేరం అంగీకరించారని,వారి నుండి బ్యాంకు దొంగతనానికి ఉపయోగించిన గ్యాస్





సిలిండర్,గ్యాస్ కట్టర్,గడ్డపార స్వాధీనపరచుకోనైనది. నిందితులలో చవాన్ రవి (కీలక సూత్రధారి) ప్రస్తుతం వేరే కేసులో నందు అరెస్టై జైల్లో ఉన్నాడని సన్నీ ప్రస్తుతం వేరే కేసులో అరెస్టై జైల్లో ఉన్నాడని, పుష్ప (పరారి),గోవిందుడు కార్తీక్ ప్రస్తుతం 2 టౌన్ లో మర్డర్ కేసు నందు అరెస్టై జైల్లో ఉన్నాడు. (ఇతని పై రౌడీ షీట్ ఉంది ),దగడ్ సాయి,సెంబేటి సాయికుమార్,కుంచాల సాయి కుమార్ భుక్తపూర్ ఇతను కూడా ఎన్నో కేసులలో అరిస్ట్ ఐ జైలుకు వెళ్లి వచ్చినాడు. మణికంఠ (పరారీ),జాదవ్ రాజు (పరారీ) ,అశోక్ (అరెస్ట్)ఇతను గతంలో మావల పోలీస్ స్టేషన్‌లో ఒక హత్య యత్నం కేసులో జైలుకి వెళ్ళినాడు మరియు వివిధ పోలీస్ స్టేషన్లలో దొంగతనం కేసులలో జైలుకి వెళ్ళినాడు. మినుగు రాజేశ్వర్,మంది పై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ క్రింద కేసు నమోదు చేయబడిందని తెలిపారు ఈ నిందితులందరూ వివిధ జిల్లాల్లో పలు దొంగతనాలు నిర్వహించినట్లు కేసులు నమోదు చేసి ఉన్నట్లు తెలియజేశారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని, మిగిలిన వారిని అరెస్టు చేసేందుకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వివరాలను తెలియజేస్తూ ఈ చోరీకి కీలకంగా వ్యవహరించిన చౌహన్ రవి ప్రస్తుతం జైల్లో ఉన్నాడని ఇతను ఆదిలాబాద్ పట్టణంలో పలు కేసులలో నిందితుడుగా ఉన్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు

# ఆదివాసీలపై తీరవా రక్త దాహాలు

**చింతలమానేపల్లి, ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్**

చింతలమానేపల్లి మండలంలోని కర్జవెల్లి గ్రామంలో మావోయిస్టులకు




వ్యతిరేకంగా వెలిసిన పోస్టర్లు గ్రామంలో కలకలం రేపుతున్నాయి. ఆ పోస్టర్లలో 'ఆదివాసుల మీద మావోయిస్టుల అప్రకటిత యుద్ధం... కర్రె గుట్టలో మందు పాత్రలు మావోయిస్టులారా తీరవా ఆదివాసులపై రక్త దాహాలు అంటూ ఆదివాసి యువజన సంఘం తెలంగాణ రాష్ట్రం పేరిట నిన్న (శనివారం) రాత్రి పోస్టర్లు అంటించారు.అడవుల్లో బాంబులు ఆదివాసి గుండెల్లో గుబులు మావోయిస్టులారా సిగ్గు సిగ్గు అని విమర్శించారు.

# ఆదివాసీల అభ్యున్నతికి విద్య మూలం

## ..ఏ ఎస్ పి చిత్తరంజన్

**తిర్యాని ,సూర్య మేజర్ న్యూస్**

పోలీస్ మీకోసం కార్యక్రమంలో భాగంగా తిర్యాని మండలంలోని మారుమూల ప్రాంతాలైన మంగి,కొలాంగుడా గ్రామాలలో పర్యటించి, ఆదివాసి కోలం గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎఎస్పీ మాట్లాడుతూ యువత, ప్రజలు మావోయిస్ట్‌ల ప్రలోభాలకులోనూ కావద్దని, వారికి సహకరించవద్దని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తుల మాయమాటలు నమ్మవద్దని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి, సహకరిస్తారని తెలియజేశారు.ఈ పర్యటనలో భాగంగా చిన్నపిల్లలకి బిస్కెట్స్ అందించి,చిన్నపిల్లలను కొలామిలో తాపేర్ అంటూ ప్రేమగా పలకరిస్తూ వారికి తెలుగు అక్షరాలు నేర్పడం మరియు పలకలను.పంపిణీ చేశారు.ప్రజలకు ఏ సమస్యలు ఉన్న ప్రభుత్వం, పోలీసుల ద్వారా పరిష్కరించుకోవాలని,పేర్కొన్నారు. యువత మావోయిస్ట్ లకు ఆకర్షితులు కావద్దని, ఉన్నత చదువులు చదవాలని పేర్కొన్నారు.యువత ప్రజలు అసాంఘిక కార్యకలాపాలక, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. విద్య తోనే అభివృద్ధి సాధ్యం అని, పిల్లలు,యువతను వారి తల్లితండ్రులు ఉన్నత చదువులు చదివించాలి అని తెలిపారు. విద్య, వైద్యం గురించి సహకారం కోసం పోలీసులను ఎల్లప్పుడు ఆశ్రయించవచ్చని, తమకు పోలీస్ శాఖ తరపున సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.గ్రామంలో నిషేధిత గంజాయి సాగును పండించవద్దని అన్నారు. అపరిచిత వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తిర్యాని ఎస్ఐ శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల పుస్తకం అందజేత

**భైంసా టౌన్,ఏప్రిల్ 12,సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ ఉద్యమకారులు ముధోల్ నియోజకవర్గంబి పుస్తకాన్ని భైంసా సిఐ గోపినాథ్ కు అందివ్వడం జరిగింది.ఇందులో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు ముష్కం రామకృష్ణాగౌడ్,కవి పాత్రికేయులు జాదవ్ పుండలీక్ రావు,కవి-ఉపాధ్యాయులు బసవరాజు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**లోకేశ్వరం ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్.**

లోకేశ్వరం మండలంలోని మండల కేంద్రంతో పాటు గడ్ చందా రాజుర మన్మథ్ ఏడ్ దూర్ పోట్ పెల్లి బి పుష్పూర్ ధర్మోర పంచగుడి కాండ్లి గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో పూజలు అభిషేకాలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు కాండ్లి గ్రామంలోని గ్రామస్తుల ఆధ్వర్యంలో మంగళ హారతులతో పాల్గొని మహిళలు గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎస్పీఎంలో డిగ్రీ విద్యార్థుల క్షేత్ర పర్యటన

**కాగజ్నగర్, సూర్య మేజర్ న్యూస్**

కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన, డిపార్ట్ మెంటు ఆఫ్ ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్.వెంకటేశ్వర్లు మరియు లెక్చరర్ సతీష్ ఆద్వర్యంలో 17 మంది విద్యార్థులతో క్షేత్ర పర్యటన లో భాగంగా స్థానిక సిర్పూర్ పేపర్ మిల్ ను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విధ్యార్థులు వివిధ డిపార్ట్ మెంట్ లను సందర్శించి అనేక విషయాలు తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక సిర్పూర్ పేపర్ మిల్ అధికారుల సహకారంతో నిర్వహించడం జరిగింది.

## మండలంలో ఘనంగా హనుమాన్ జయంతి

**సోన్, ఏప్రిల్ 12 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని ఆయా గ్రామాలలో హనుమాన్ జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయాలన్నీ హనుమాన్ నామస్మరణతో మార్మోగాయి. మండలంలోని న్యూ బొప్పారం గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇరుముడులు కట్టుకొని కొండగట్టుకు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతికి రమ్మని ఆర్ ఎస్ పి కి ఆహ్వానం.

**కాగజ్నగర్, సూర్య మేజర్ న్యూస్**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని ఆహ్వానించిన సిర్పూర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు. తన వంతుగా అంబేద్కర్ జయంతి కార్యక్రమమునకు 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన ఆర్ఎస్పి. అందుకు ఆయనకు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సిర్పూర్ నియోజకవర్గం తరఫున తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



### కేసులు పెట్టడం ఏంటని
## బిజెపి శ్రేణుల ఆవేదన

**జైపూర్ ఏప్రిల్ 12. (సూర్య మేజర్ న్యూస్**

జైపూర్ మండల పరిధిలోని బిజెపి శ్రేణులు కేసులు పెట్టడం ఏంటని ఆవేదనపడ్డారు. కాంగ్రెస్ నాయకులు కక్ష పూరితంగా కేసులు పెట్టిస్తున్నారని శనివారం బిజెపి నాయకులు ఆరోపించారు.బిజెపి నాయకులు దౌర్జన్యంగా వేలాల రేషన్ దుకాణం డీలర్ తిరుపతి ఇంటి తాళం దౌర్జన్యంగా పగలగొట్టున కేసులో పలువురి బిజెపి నాయకులను అరెస్టు చేసినట్లు ఎస్సై శ్రీధర్ శుక్రవారం వెల్లడించారు. ఈ



సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు దూట రాజ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు బిజెపి శ్రేణులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. అధికారంలో ఉంటే ఇష్టం వచ్చినట్లు చేయొచ్చా అని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. రాబోయే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి పట్టం కట్టడం కాయం అనే విషయం స్పష్టం అవడంతో, దాన్ని కాస్త ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు బిజెపి నాయకుల పై అధికార జులుబు చూపిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక విషయం గుర్తుంచుకోవాలని తెలిపారు. అధికారమనేది ఎవరికి శాశ్వతం కాదని మొన్నటి వరకు బిఆర్ఎస్ ఈరోజు కాంగ్రెస్ వచ్చే ఎన్నికల్లో బిజెపి ఉండవచ్చని గ్రహించాలన్నారు.

### ఘనంగా పోషణ పక్షం ఉత్సవాలు

**జైపూర్ ఏప్రిల్ 12,సూర్య మేజర్ న్యూస్**

జైపూర్ మండలంలోని దుబ్బ పల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో శనివారం రోజున ఏప్రిల్ నెలలో నిర్వహించే పోషణ పక్షం ఉత్సవాలను అంగన్ వాడి టీచర్ శ్యామల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్ వాడి నిలయాలు నేడు ఆరోగ్య కేంద్రాలుగా గుర్తింపు పొందినవని అంగన్ వాడి కేంద్రాలలో బాలింతల నుండి పసిపిల్లల తో పాటు గర్భిణీ స్త్రీలకు కిశోర బాలికలకు బాలింతలకు అనేక రకాలుగా పౌష్టిక ఆహారాలను అందజేస్తున్నామని దీని ద్వారా మహిళలలో చిన్నపిల్లలలో రక్తహీనత లేకుండా చూస్తున్నామని అన్నారు. సీజనల్ వారిగా దొరికే ఆకుకూరలు పండ్లు కూరగాయలను తినడం వలన కలిగే లాభాలను గ్రామ ప్రజలకు వివరంగా తెలియజేయడం జరిగింది. చిరుధాన్యాలతో వంటకాలు చేసి వాటిని వండే విధానంతో పాటు చిరుధాన్యాల వల్ల పొందే లాభాలను మహిళలకు తెలియజేశారు మన చేతులతో పాటు మన ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఎటువంటి వ్యాధులు రావని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతో పాటు మనం ఉండే ప్రదేశాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని మహిళలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత ఉపాధ్యాయురాలు శ్యామల అంగన్ వాడి టీచర్ శ్యామల ఏఎన్ఎం శ్రీలత ఆశ కార్యకర్త లక్ష్మీ గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు

### గంజాయి మొక్కలను పెంచుతున్న వ్యక్తి అరెస్టు

**మందమర్రి, ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్.**

ఇంటి పరిసరాల్లో గంజాయి మొక్కలు పెంచుతున్న ఓ వ్యక్తిని శనివారం అరెస్టు చేసినట్లు ఎస్సై శివనీతి రాజశేఖర్ తెలిపారు. రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి ఆదేశాలతో శనివారం మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని దీపక్ నగర్ లోని ఒక ఇంట్లో గంజాయి మొక్కలను పెంచుతున్న యువకుడిని పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. పట్టణం దీపక్ నగర్ కు చెందిన ఒక మైనర్ యువకుడు తన ఇంటి పరిసరాల్లో గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసు సిబ్బందితో కలిసి ఇంటి వెనుకాల తనిఖీ చేయగా 12 గంజాయి మొక్కలు లభ్యమయ్యాయని, అట్టి మొక్కలను పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకొని అట్టి బాలుడిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మందమర్రి సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా, ఎవరైనా గంజాయి అమ్మకం జరిపినా, గంజాయి మొక్కలు సాగు చేసినా, సేవించినట్లు తెలిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై నిరంతరం పర్యవేక్షిస్తూ వారి కదలికలను చెడు అలవాట్లు గుర్తించాలని ఎస్ఐ కోరారు. అలాగే గంజాయి సేవించే వారిపై, గంజాయి పెంచే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇట్టి సమాచార సేకరణలో చురుకుగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ అభినందించి రివార్డు అందజేశారు.

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం.

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్:**

లక్షెట్టిపేట సర్కిల్ పరిధిలోనిపలు ప్రాంతాల్లో సబ్ స్టేషన్ల మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం కలదని మండల విద్యుత్ శాఖ ఏడిఏ ప్రభాకర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. లక్షెట్టిపేట, గూడెం, వెల్గనూరు సబ్ స్టేషన్స్, 33 కేవి దండేపల్లి ఫీడర్ లోని దండేపల్లి, ముత్యంపేట్, లింగాపూర్ సబ్ స్టేషన్స్, జన్నారం ఫీడర్ లోని జన్నారం, తపాలాపూర్, కవ్వాల్, కలమడుగు సబ్ స్టేషన్స్ పరిదిలో 13/04/2025 33కేవి లైన్లో మరమ్మత్తుల కొరకు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ఆయా సబ్ స్టేషన్స్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని తెలిపారు. కావున ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఏడిఏ ప్రభాకర్ రావు కోరారు.

### 25 సంవత్సరాల రజితోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 11, సూర్య మేజర్ న్యూస్.**

భారత రాష్ట్ర సమితి అధ్యాయంలో నిర్వహిస్తున్న 25 సంవత్సరాల రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని క్యాతనపల్లి మున్సిపాలిటీ నివాసంలో మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, చెన్నూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమక్షంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 27 వ తేదీన వరంగల్ ఎక్కతుర్తి-x రోడ్‌లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బారి బహిరంగ సభకు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరు హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.చెన్నూర్ నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారి రవాణా సౌకర్యం కోసం 60 బస్సులను ఏర్పాటు చేశానని,అదేవిధంగా వారికి ఇబ్బంది లేకుండా మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు కూడా చేశారని, ప్రతి బస్సుకి ఇన్చార్జిలను నియమించి వారికి బాధ్యతలు అప్ప చెప్తానని ఎక్కడ కూడా ఏ ఒక్క కార్యకర్తకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పూర్తి బాధ్యత తీసుకుంటానని నాయకుల సమక్షంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజరమేష్, పల్లె భూమేష్ ,శ్రీనివాసరావు,మధుకర్‌రెడ్డి,సంపత్,సుదర్శన్ గౌడ్ ,సూరిబాబు,రంలాల్ గిల్డా రాజకుమర్,,తదితరులు పాల్గొన్నారు.

### డ్రైనేజికి ఇరువైపులా మట్టి వేయరా..?

**మామడ,ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**

మామడ గ్రామ పంచాయతీ విజయ్ నగర్ కాలనీలో ఎంజి ఈజీస్ నిధుల ద్వారా డ్రైనేజి నిర్మాణం చేపట్టి రోజులు గడుస్తున్నా నాణ్యత, క్యూరింగ్ పని దేవుడెరుగు,కనీసం డ్రైనేజి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో మట్టిని పోయడంకూడా మరిచిపోయారా.! లేదా ఎలా వేసిన బిల్లు వస్తదిలే అనే నమ్మకమా.? తెలియదుగానీ, ఈ డ్రైనేజికి ఇరువైపులా మట్టి వేయకపోవడంతో రాత్రుల్లో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనియెడల ఏ ఈ దృష్టికి తీసుకువెళ్లి బిల్లులు రాకుండా చేస్తామని హెచ్చరించారు. ఈ విషయమై జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కి సమస్య విన్నవించడం జరిగింది.

### ఎస్ టి పి పి లో అంబేద్కర్ జయంతి వేడుకలు

**జైపూర్ ఏప్రిల్ 12,సూర్య మేజర్ న్యూస్**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134 జయంతి వేడుకలలో భాగంగా జైపూర్ ఎస్‌టిపిపిలో ప్లాంటు యాజమాన్యం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి, వివిధ రకాల పోటీలను నిర్వహించారు.శనివారం ప్లాంట్ ఈడి చెన్నకేశవుల చిరంజీవి ప్రారంభించి,రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిజిఎం పంతుల మాట్లాడుతూ రక్తదానం మహాదానం అని తెలిపారు.ఒక్కరు రక్తదానం చేస్తే అది ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి,ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదాతలుగా నిలవాలన్నారు.ప్లాంట్ అధికారులు, సిబ్బంది,వివిధ కంపెనీల అదికారులు , సిబ్బంది,పరిసర గ్రామాల ప్రజలు, రక్తదాన శిబిరంలో పాల్గొన్నట్లు తెలిపారు. మొత్తం 95 మంది రక్తదానం చేసినట్లు వివరించారు.అనంతరం అధికారులకు క్విజ్, వ్యాసరచన పోటీలు,పిల్లలకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, జీఎం(ఈ అండ్ ఎం) కే. శ్రీనివాసులు, చీఫ్ ఆఫ్ ఓ&ఎం జే ఎన్ సింగ్,ఎ.జీ.ఎం(ఈ అండ్ ఎం) మదన్ మోహన్, డీజీఎం(వాటర్ సిస్టమ్స్)జనగామ శ్రీనివాస్, ఎస్టిపిపి సిఎంఓఎఐ అధ్యక్షులు సముద్రాల శ్రీనివాస్,ఏఐటియుసి ఫిట్ సెక్రెటరీ సత్యనారాయణ రెడ్డి, డీజీఎం(పర్సనల్) అజ్మీరా తుకారాం, ఎస్ఈ(ఈ అండ్ ఎం) వెంకటయ్య ,సేఫ్టీ ఆఫీసర్ పులి సురేష్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ జోగు పర్శయ్య , మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కే.రవీందర్ , డాక్టర్ లోక్ నాథ్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**మందమర్రి, ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని శ్రీశ్రీశ్రీ భక్త ఆంజనేయ దేవాలయంలో, పంచముఖి ఆలయంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం పంచామృతాభిషేకం పూజలతో పాటు పంచకుండాత్మక హనుమత్ కవచవనం, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలచెట్టు ఏరియాలోని పంచముఖి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణకాంతచార్యులు, మార్కెట్ ప్రాంతంలోని శ్రీశ్రీశ్రీ భక్త ఆంజనేయ దేవాలయంలో ఆలయ అర్చకులు సోనాల్ శర్మ ల ఆధ్వర్యంలో స్వామి వారికి పూజలు జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం నుంచి భక్తులు, హనుమాన్ దీక్షా స్వాములు ఆలయాలకు చేరుకొని స్వామిని దర్శించుకోవడంతో ఆలయాలు జైశ్రీరామ్ నినాదాలతో మార్మోగాయి. ఈ సందర్భంగా పట్టణ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రముఖ వ్యాపారి బండారు సూరిబాబు - జయరాణి దంపతుల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ భక్త ఆంజనేయ దేవాలయంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్షా స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### సిగ్నల్ సరిగా లేదని బిఎస్ఎన్ఎల్ అధికారులకు ఫిర్యాదు

**కాగజ్నగర్,సూర్య మేజర్ న్యూస్**

కాగజ్ నగర్‌లోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో శనివారం కస్టమర్ సర్వీస్ మంత్ సందర్భంగా బిఎస్ఎన్ఎల్ అధికారులకు సిగ్నల్ సమస్యల పైన ఫిర్యాదు చేసిన సిపిఎం పార్టీ సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో బిఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ ఎప్పుడూ సమస్యగానే మారుతుందని నేను 2005 నుండి బిఎస్ఎన్ఎల్ సిమ్మునే వాడుతున్నాను. కానీ పదేపదే సమస్యలు వస్తున్నాయని, ఆ సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలం చెందుతున్నారని,టెక్నాలజీ కూడా సరైన టెక్నాలజీ లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు వస్తున్నాయని, టవర్స్ లో ఉన్న బ్యాటరీలు వాటి కాల పరిమితి ముగిసిపోయినా వాటిని మార్చకపోవడం వల్ల బిఎస్ఎన్ఎల్ వాడుతున్న కస్టమర్లకు అనేక ఇబ్బందులు వస్తున్నాయి.ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకుంటూ, బిఎస్ఎన్ఎల్ సంస్థను కాపాడాల్సిందిగా కోరడం జరిగింది.అదేవిధంగా 5 జీ సేవలు కూడా తొందరగా అందుబాటులోకి వచ్చేలా చేయాలనీ కోరడం జరిగింది.

### డిగ్రీ కళాశాలలో
### ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.

**కాగజ్నగర్ ,సూర్య మేజర్**

కాగజ్ నగర్‌లోనీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తూ డూ రు దత్తాత్రేయ మరియు డిపార్టుమెంటు ఆఫ్ హిందీ .జనార్దన్ ఆద్వర్యంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ . మిస్ శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ భారత దేశానికి చేసిన సేవలను మరిచి పోకుండా, ఆయన ప్రపంచ మేధావిగా విద్యా రంగానికి మరియు ఇతరత్రా చేసిన త్యాగాలను ఆదర్శంగా తీసుకొని నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కృషి వల్లనే ప్రపంచం లోని పెద్ద రాజ్యాంగాలలో మన రాజ్యాంగం కూడా చోటు సంపాదించుకుంది అని తెలిపారు. డిపార్టుమెంటు ఆఫ్ పొలిటికల్ సైన్సు లెక్చరర్ డాక్టర్. టే మాజీ డాక్టర్బీ ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను చాలా విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు ముంజం రాజేశ్వర్, శారద, మహా లక్ష్మయ్య, సంతోష్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విధ్యార్థులు డిగ్రీ కళాశాల లెక్చరర్లుగా ఉద్యోగం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకుని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి నరసింహం ని సన్మానించడం జరిగింది.

వనజీవి రామయ్య సేవలు మరువలేనివి

### అటవీ శాఖ అధికారి గోగు సురేష్ కుమార్

**జైపూర్ ఏప్రిల్ 12 (సూర్య మేజర్ న్యూస్**

వనజీవి రామయ్య మరణం తీరని లోటు అని అటవీ అభివృద్ధి సంస్థ, మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ అన్నారు.శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి లాభా పేక్ష లేకుండా నిస్వార్థంగా కోటికి పైగా మొక్కలు నాటి పర్యావరణానికి మేలుచేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు . తన సేవలను గుర్తించి రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకున్నారని తెలిపారు. ఇంటి పేరునే వనజీవి రామయ్యగా మార్చుకొని ఆయన చేసిన సేవలను మరువలేమని పేర్కొన్నారు. ఆయన మరణం పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని వ్యక్తం చేసారు.వనజీవి రామయ్య తన జీవితంమొత్తం ప్రకృతి రక్షణకు పాటు పడుతూ ఎన్నో మొక్కలు నాటారని, ఇలాంటి వారు చాలా అరుదుగా ఉంటారని తెలిపి ,ప్రతి ఒక్కరూ అతనిని స్ఫూర్తిగా తీసుకొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కొరకు పాటుపడాలని కోరారు.